# ఆశకు అవతలి గట్టున ఓ మనిషి!

వై. సింహాబాబు



వైశాఖ మాసంలో ఆదివారం నాటి మిట్ట మధ్యాహ్నం వేళ నల్లకుంటలో నా కంటి ఎదురుగా ఎండ నిప్పులు చెరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాలలో పది కాకింద పని చేయటం అలవాటైపోయిన ప్రాణాలకు వేసవికాలంలో ఆదివారాలూ, శలవురోజులూ ఇంటిపట్టున గడపడం యిరకాటమే. అందులోనూ అద్దె యిళ్లలో ఉక్కపోతలో ఒంటరితనంతో మరీ దుర్భరంగా ఉంటుంది.

చదువుతున్న మామ్ పుస్తకాన్ని పక్కన పెట్టి చాపమీంచి లేచి, తువ్వాలుతో చెమట తుడుచుకున్నాను. తిరిగిచాపమీద కూర్చుంటూ చప్పుడైతే తలెత్తి చూశాను. ఎదురుగా తాతగారు నిలబడున్నారు. సర్దుక్కూర్చుని, చిరునవ్వుతో తాతగారికి స్వాగతం చెప్పాను. ఆయన సాదాగా లేరు. కళ్లు కణకణలాడుతున్నాయి. ఇలా కూచున్నాడో లేదో, అరవడం ప్రారంభించారు.

"నా సంగతి సరిగా తెలిసివాళ్లే నాతో పెట్టుకుంటారు. వయసొచ్చిన దాణ్ణి ఆ మాత్రమైనా జ్ఞానం ఉండొద్దూ!"

అలా ప్రారంభమైంది. ఆవేశపరుణ్ణి అడ్డకూడదు. తిట్టిన అట్లు తిట్టకుండా తాతగారు తమస్వీయకపతాపరనాన్ని సాగిస్తున్నారు.

ఆ అద్దెకొంపలో ఉత్తరంవైపు వాటాలో తాతగారూ వారి కుమాళ్ళూ, కోడలూ కాపురం ఉంటున్నారు. దక్షిణం వైపున ఇంటి యజమానీ మధ్యలో - వెనుకవైపున వాసన్‌గారి కుటుంబం, ముందు చిన్నగదిలో ఒంటరిగా నేనొక్కణ్ణి, పైభాగాన మాత్రం కొత్తగా సినిమారంగంలో అడుగుపెట్టిన ఒకానొక నటీమణి.

ఇంతకూ తాతగారి తగవు —

నిన్న సాయంకాలం తాతగారు వారి వాటాముందు వాలుకుర్చీలో పవ్వళించి, ఏదో మహద్గ్రంథాన్నిదీక్షగాచదువుకుంటున్నారు. ఇంతలో పైవాటా నటీమణి, ఆవిడకూడ ఎవరో ఒకపడుచు వాడూ కారులో దిగారు. మేడపైకి మెట్లు తాతగారి వాటాఎదురుగానే ఉన్నాయి. మెట్లకు అడ్డంగా వాలు కుర్చీలో తాతగారున్నారు.

నటీమణికి రవంత కోపం వచ్చింది.

"తాతగారూ! మీరిట్లా మెట్ల దగ్గర నన్నటకాయించడం బావు లేదు" అంది.

తాతగారు పులుపు చావని మనిషి గనుక "మెట్లదగ్గరే నిన్ను అటకాయించడం దేనికి మేనకా! చేతిలో దుడ్డు లేని వాడిని" అని విసిరాడు.

ఆ పడుచు వాడెవడో పక్కనుండగా, అదైనా గమనించకుండా, తాతగారు ఎకసెక్కమాడినందుకు అరవిందకి తగని కోపం వచ్చింది. ఆడది అహంకారం చూపదలిస్తే ఎంతటి మగవాడైనా ఎదుట నిలవలేడు. విచక్షణాజ్ఞానం గలది గనుక విశాలాక్షి తన కోపాన్ని తనలోనే యిముడ్చుకొని— "ఏ వయసు ముచ్చట ఆ వయసులోనే తాతగారూ! అలవికానప్పుడు అడ్డువేయకూడదు" అంటూ అంటించింది.

ఈ మాటతో తాతకు ఉక్రోషం వొచ్చింది. చమత్కారాలన్నీ గాలికి వొదిలేసి గావుకేకలు ప్రారంభించారు.

"నోటికొచ్చినట్టల్లా మాట్లాడకు కుర్చీ అడ్డొచ్చిందంటే కొంచెం పక్కకి తప్పుకో వాలి. నువ్వు అద్దెకుంటున్నది పైన గానీ— ఈ వాటాలో కాదు. బోడి చమత్కారాలు విసురుతున్నావు. వలవేయాలని చూస్తున్నావేమో— నే పడేవాడిని కాదు."

ఆమె పక్కనున్న యువకుడు అంతా చూస్తూనే ఉన్నాడు. అతను మరి మౌనం వహించలేకపోయాడు.

"సరసం విరసంలోకి దిగిపోయింది. ఇక చాలుగాని తాతగారూ! కుర్చీ పక్కకి లాగండి" అన్నాడు.

"ససేమిరా నే లాగను" అన్నాడాయన.

అతను బర్రున కుర్చీని పక్కకి లాగేశాడు. ఇద్దరూ చరచరా పైకి వెళ్ళిపోయారు. తాతగారి కొడుకులు యింటిదగ్గర లేరు. కోడలు మాత్రం లోపల వంట చేసుకుంటోంది. ఆవిడ పరిగెత్తుకొచ్చింది. ఇంటి యజమాని వొచ్చాడు. వీధిన పోయేవాళ్ళు వొచ్చారు. అదో పెద్ద రణరంగమైపోయింది. నేనుమాత్రం ఎంతసేపని కూచోను? తలుపు తీసుకొని బయటికి వొచ్చాను.

ఇంటి యజమాని తాతగారిని సముదాయించడానికి ప్రయత్నించాడు. దాంతో తాతగారి కోపం ఆయనమీదికి మళ్ళింది. అసలే అరవై దాటిన వయస్సు. ముసలివాళ్ళు ఏవున్నది కాదంటే ముంచుకొస్తుంది కోపం. ఇక ఆపైన చూడాలి ఆయనగారి భరతనాట్యం.

"దానికీ నీకూ ఏదో సంబంధం ఉండే ఉండాలి. లేకపోతే చిల్లర వేషాలు వేసే దాన్ని వెనకేసుకుని రావాల్సిన పనేముంది?" అంటూ కారుకూతలు ప్రారంభించాడు.

ఇంతలో ఇంటి యజమానిగారి సతీమణి చీరకొంగు నడుముకు బిగించి రంగంలో ప్రవేశించింది. తన భర్త శ్రీరామచంద్రమూర్తట! పరాయి ఆడదాన్ని చూస్తే చాలు కళ్ళు మూసేసుకుంటాడట! అటువంటి సతీవ్రతుణ్ణి పట్టుకొని అన్నన్ని మాటలన్నందుకు తాతగారి వాయి మూతపడిపోవాలట.

ఇదీ విన్న సాయంకాలం జరిగిన సంగతి. దానిగురించి తాతగారివాళ ఇంటి యజమానినీ, ఆయన భార్యనూ, వారి యావత్తు బంధువర్గాన్నీ శాపనార్థాలు పెడుతున్నారు. నేను అటుగాని, ఇటుగాని ఏమీ మాట్లాడలేదు.

ఆయన వెళ్ళిపోతూ అన్న మాటలు మాత్రం నాకు బాధ కలిగించాయి.

"నా నోరు మూతపడిపోవాలన్న ఆడది ఎన్నెన్ని కష్టాలు పడుతుందో కళ్ళారా చూడువుగాని! వాళ్ళ ఇల్లు తగలబెట్టేసిపోకపోతే నా పేరు అగ్నిహోత్రావధానులే కాదు."

ఇకనేంమరి! తాతగారి పేరులోనే సర్వభక్షకుడున్నాడు. ఆయన చెబితేనే గాని శ్రీవారి పేరేంటో తెలిసింది కాదు.


ఊహ మరి నా చేతుల్లోకి రాలేదు. ఆలోచనలు పలువిధాల పరుగులు పెడుతున్నాయి.

పేచీలన్నీ అహంకారం పెరిగినందువల్లే ఏర్పడతాయి. పేచీ వల్ల ద్వేషం పెరుగుతుంది. ద్వేషంవల్ల లెక్కలేనన్ని అనర్థాలు జరుగుతాయి. ద్వేషం పెంచుకున్న వాడు కూడా ఆ అగ్నిలో ఆహుతైపోక తప్పదు.

అగ్నిహోత్రావధానులుగారి కోపాగ్ని ఏదో చిన్న దెబ్బతో చల్లబడిపోతుందనుకున్నాను. అది చినుకు చినుకుగా ప్రారంభించి నేనింత దూరం వెళుతుందనుకోలేదు.

రెండు రోజుల తరువాత – రాత్రి పది గంటలకు ఇక నిద్రపోదామనుకుంటూండగా ఇంటి యజమాని వచ్చాడు. ఆయన పేరు సూర్యనారాయణ. తెలుగు సాహిత్యంతో మంచి పరిచయం ఉన్నవాడు. మేమిద్దరం దగ్గరలో ఉన్న ఇరానీ హోటల్లో 'చా' చప్పరిస్తూ గంటలు గంటలు గడపడానికి అలవాటు పడిపోయాం.

దీపావళి కొండొకచో అమావాస్యయే!




ఆయన వస్తూనే– "అటు వెళదాం వస్తారా?" అనడిగాడు.

ఒక మూలగా కూచుని పౌనాలో బిస్కట్లు ముంచితింటూ– ఆయన ముసలాయన చేసిన ఓ ఘనకార్యం విశదీకరించాడు.

సూర్యనారాయణ సాధారణంగా ఉదయం యెనిమిది గంటలవేళ భోజనం చేసి వెళ్ళిపోతాడు. ఉదయం రెండు ట్యూషన్లు చెప్పుకొని, బళ్ళో పిల్లలని అదమాయించి, సాయంకాలం మరికొన్ని ట్యూషన్లకు హాజరు వేయించుకొని, రాత్రి ఎనిమిదైతేనే గాని ఇంటికి రాడు. ఇవాళ మధ్యాహ్నం ఇంటావిడ లోపలింటో నిద్రపోతూండగా పిల్లిలాగ యింటోకివచ్చాట్ట ముసలాయన. ఏదో చప్పుడైతే ఆవిడ మెలకువ వచ్చి చూసింది. ముసలాయన్ను చూసి "ఏమిట"ని అడిగిందట. ఆదురు బెదురుగా బయటికి పరిగెత్తాడాయన. అసలెందుకువచ్చాడో ఎందుకు పరిగెత్తవలసి వచ్చిందో ఆవిడ కర్థంకాలేదు. ఈలోగా ఆవిడతమ్ముడు ఊరినుంచివచ్చాడు. సంగతేమిటో తెలుసుకుందామని ఉత్తరం వైపు వాటాలోకి వెళ్ళాడు. ముసలాయనా, చిన్నకొడుకూ కలిసి అతన్ని చావగొట్టారు. దబదబ చప్పుడౌతూ ఉంటే, తమ్ముడినేదో చేసేస్తున్నారని ఈవిడ బయట లబోదిబోమంది. నలుగురూ పోగయ్యారు.

"అసలాయన మీయింట్లోకెందుకొచ్చాడో తెలియ లేదు కదా!" అనడిగాను.

ఆయన తల అడ్డంగా తిప్పాడు.

తాతగారి ద్వేషం శ్రుతి మించుతోందని అర్థమైపోయింది. ఈ స్థితిలో యిదమిత్థంగా కర్తవ్యమేమిటో నాకుతోచలేదు. ఉదయమే ఏదో ఒకటి చేద్దామని ఆయనకుమాటిచ్చాను.

ఆ ఉదయం నేను లేచేవేళకు సూర్యనారాయణ భోజనం ముగించుకుని వెళ్ళిపోయాడని తెలిసింది. తొందరగా స్నానాదికాలు తెముల్చుకొని, భోజనానికి వెడుతూ మా వకీలుమిత్రుడు వెంకటేశ్వర్లును సలహా అడుగుదామని వెళ్ళాను. "ఎందుకైనా మంచిది–ఇల్లు ఖాళీ చేయమనినోటీసుయివ్వండి" అన్నాడతను.

ఆ సాయంకాలం ఇంటికొచ్చేసరికి జనం మా అద్దెయింటి ముందు గుంపులు గుంపులుగా ఉన్నారు. అల్లంతదూరాన్నుంచి చూసి వణికిపోయాను! జనాన్ని తోసుకుని లోపలకు వెళ్ళడం కష్టమైపోయింది. సూర్యనారాయణగారి వాటాలో దృశ్యం మహదాశ్చర్యకరంగా ఉంది.


మంచంమీద సూర్యనారాయణ గారి యిల్లాలు పడుకుని ఉంది. కాళ్ళదగ్గర సూర్యనారాయణ కూచున్నాడు. కొంచెం దూరంగా కూచుని అతని బావమరిది భయం భయంగా చూస్తున్నాడు. ఎవరో యిద్దరు ముగ్గురు నిలబడున్నారు. సూర్యనారాయణ భార్య

ఇందిర కళ్ళు మూసుకుని ఏవేవో అరుస్తూంది.

—"ఆదుగో నర్రా! సూదులు పెట్టి పొడి చేస్తున్నారు. వీళ్ళు దుంపతెగ! వీళ్ళు మనుష్యులు కారు. వీళ్ళకసలు తలల్లేవు మొండెం మీద చింపిరి జుత్తూ వీళ్ళూనూ— గుమ్మటులుకాబోలు-అయ్యబాబోయ్! నన్ను వీళ్ళు బతకనివ్వరు. ఇదిగిదిగో కుడి భుజంమీద గుచ్చాడు—"

కుడిభుజంమీద చూశాను రక్తం వొస్తోంది. సూది పెట్టి గుచ్చినట్టుగానే ఉంది. కాని సూది లేదు. మొండెంమీద చింపిరిజుత్తున్న మనుష్యుల్లేరు. నాకు ఒళ్ళు జలదరించింది.

ఇందిర కళ్ళు మూసుకొని అరుస్తూనే ఉంది. నాకేంచేయడానికీ తోచలేదు. ఇరవై రెండేళ్ళ వయసులోనూ ఇంతటి విచిత్రాన్ని ఎప్పుడూవిననైనా లేదు. ఇంటిముందు జనాన్ని బతిమిలాడి పంపించి వేశాను. సూర్యనారాయణ బావమరిది సుకుమార్ని బయటికి పిలిచి, నిద్ర మాత్రల కోసం బజారుకు పంపించాను. మస్తిష్కం పని చేయడంలేదు. ఇందిరకు అసలు జబ్బేమిటో అర్థంకాలేదు



హిస్టీరియా కావచ్చు కాని, ఒంటినిండా సూదులు గుచ్చినట్టు ఆ రక్తంఏమిటి? ఇదేదో చేతబడి అయివుండాలి. మానవాతీతమైన ఏదో శక్తి వల్లే ఇటువంటి పనిజరుగుతుంది. దేవుడులేడు-దయ్యంలేదు అనివాదించే వాళ్ళున్న ఈ దేశంలో బ్లాక్ మాజిక్ ప్రభావాన్ని నమ్మకున్న వాళ్ళు కూడా ఉన్నారని స్పష్టమైపోయింది. తాతగారి వాటావైపు చూశాను. గాడ్రెజ్ తాళం వేలాడు తోంది.


సుకుమార్ వచ్చాడు. రెండు గార్డినాల్ టాబ్లెట్స్ వేసి, ఆవిడను జాగ్రత్తగా చూసు కోమలి సూర్యనారాయణ కొప్పగించి సుకుమార్ని తీసుకొని చార్మినార్ వైపు బయలుదేరాను.

ఎదుటి మనిషి బలహీనతపై ప్రయోగం చేసి తనద్వేషాన్నీ కసినీ తీర్చుకు నేందుకు బ్లాక్ మాజిక్‌ను ఉపయోగించు కోడానికి మనిషి అనాదిగా అలవాటు పడిపోయాడు. అటువంటి ప్రయోగాలకు విరుగుడు చూపించే

మంత్ర వైద్యులు కూడా మనకు... చారి
చార్ దగ్గర. అరబ్ నించి వాళ్ళు సిరప
నీ, గోవంటి ఒక మనిషి ఇటువంటి చేత బ
లకు విరగుడు చేస్తూ ఉంటాడు.

మేం చెప్పింది అంతా అతను విన్నా
ఖ ్రతంగా ఇదిచేత బడేనన్నా... ఇంటి
ఉత్తరం వైపు నుంచి దుష్ట శక్తులు వొచ్చా
యన్నాడు యాభై రూపాయలు ... ం
పెంచి ... చేసా నన్నాడు.

... క్షరేకు ... ంచి యిచ్చా... పసు
తాపోటి పూజా పీఠం మీంచి ... చ్చాడు




మరి అది విబూదో ఏమో — ఇంత పొడుం దీపం పెట్టమన్నాడు. ఏవో రెండు మంత్రాలు ఉపదేశించాడు. నవ్వుకూ పాగనంపాడు.

మేం యింటో అడుగు పెడుతూ న్నప్పుడు కూడ ఇందిర అరుపులు వినిపిస్తున్నాయి.

"నేను చచ్చిపోతానర్రో! నేనింక బతకను. ఎట్లా బతకను? నా ఒళ్ళంతా కూలిపో పోయింది. నారక్తాన్ని వాళ్ళు తాగే...న్నారు ఒరేయ్! మీ అమ్మ కడుపుకాలు నన్ను

## దీపావళి కొండొకచో అమావాస్యయే!



బతక నివ్వండిరా! నాకిద్దరు పిల్లలున్నార్రా, వాళ్ళింకా చిన్నోళ్లు. నేచచ్చిపోతే వాళ్ళుబెంగెట్టు కుంటారు. నన్ను చావబాదకండిరోయ్ ఒళ్లంతా తట్లు తేలిపోతుంది"

ఇందిర ఒళ్లంతో రక్తబిందువులు. చావబాదినట్లుగా చారలు. చుట్టూ భయంనీడలు. సూర్యనారాయణ ముఖంలో భయం సుకుమార్ గుండెలో పిడుగులు.

అరబ్ మంత్ర వైద్యుడు చెప్పిన మంత్రాన్ని ఇందిర చెవిలో మూడుసార్లు చెప్పాను. అకస్మాత్తుగా ఆమెలేచింది. నాగుండె గుయ్యిమంది కళ్ళు బైర్లు కమ్మాయి. చేత్తోచెంప తడుముకున్నాను. ఫెడీమని తన్నింది వెనక్కువడిపోయాను ఊపిరిరాదలేదు. మంత్రవేత్త చెప్పిన మరో మంత్రం జ్ఞాపకం వొచ్చి ఇది గట్టిగానే అరిచాను. ఎక్కడలేని బలం వొచ్చేసింది. లేచి నిలబడ్డాను. నాఎదురుగ్గా ఇందిర స్పృహ తప్పిపడి ఉంది. పాలల్లో అతనిచ్చిన ఆ పొడుమేదో కలిపి తాగించాం. గట్టిగా మూలిగింది బోరుమని ఏడ్చింది. కన్నీళ్ళు రాలేదు. తా జా కట్టాం. ఇందిర నిద్రలోకి జారిపోయింది.

చిక్కని చీకటి అలముకుంటోంది. మనసంతా ఆందోళనగా ఉంది. పాపం సూర్యనారాయణ మంచివాడు. వాళ్ళావిడ అంతకంటే మంచిది. మంచితనం బలహీనంగా అగ్నిహోత్రావధానులు అఘాయిత్యం చేయడానికి పూనుకున్నాడని పించి ఆయన మీద కోపం ముంచు కొచ్చింది.

ఇంటి ముందు రెండు రిక్షాలు ఆగాయి. అవధాన్లు, వారి పెద్దబ్బాయి, కోడలు, చిన్న కొడుకు మెల్లగా గేటు తోసుకొని లోపలి కొచ్చారు. తమ వాటాలోకి తరలివెళ్ళిపోయారే గాని తలతిప్పి యిటు చూడనేలేదు. అప్పుడు తాతగారి ఆంతర్యం నాకు అర్థమైపోయింది. మంచి తనానికున్న సుగుణం నిర్భయత్వం. గుణం చెడ్డదైనప్పుడు మనిషి గుండెలమీద చేయివేసుకోలేడు.

ఎవరూ లేనప్పుడు పెద్దవయసువాడు దొంగమాదిరి యింటో ప్రవేశించాడు. అదేమిటని అడగబోతే అబ్బాయిని చావగొట్టాడు. ఇందిరకు చేతబడి చేయించిఎంతో ఆరడిపెట్టాడు. మరింకేం చేయాలని మహానుభావుడు వ్యూహం పన్ని ఉంచాడో!!! సూర్యనారాయణతో చేరిపోయానని నామీద కూడ ప్రయోగం చేయడుకదా? దుర్మార్గానికొక హద్దేమిటి???

రాత్రి ముదురు తున్నకొద్దీ ఏదో తెలియని భయం ఆవహించసాగింది. చెవుల్లో హోరు ప్రారంభమైంది, ఒళ్లంతా ఒణుకుతోంది. సమయానికి సరిగ్గా బయటహోరున వర్షం కురుస్తున్నట్టుగా ఉంది. రగ్గు కప్పుకున్నా చలి ఆగడంలేదు, ఒళ్లంతా తేళ్లూ, జెర్రులూ పాకుతున్నట్టుగా ఉంది. లేచి లైటు వేశాను. కుర్చీలో కూర్చుని పుస్తకం అందుకున్నాను. గజ్జెల చప్పుడు లీలగా వినిపిస్తోంది. మనసంతా అస్వస్థంగా ఉంది. లైటార్పేసి, దుప్పటి ముసుగు పెట్టాను. గుండెలు గడగడలాడి పోతున్నాయి! గజ్జెల చప్పుడు క్రమంగా దగ్గరౌతోంది. ఇల్లంతా ఎవరో తిరుగుతున్నట్లుగా ఉంది. కళ్ళుతెప్పడానికి భయపడ్డాను. ఎవరో కీచుమని అరిచారు; దుప్పటి ముఖం మీదికి లాక్కున్నాను.

"నన్నురక్షించు. నీ ఇంటోనే ఉన్నాను. లోపలున్నాను.లోతున్నాను. నేను నీకోసమే ఉన్నాను రా! రా! రా!"

కమ్మని కంఠం పిలుస్తోంది. ఒళ్లంతా చెమట పట్టేసింది. ఒణుకుతున్న చేతులతో దుప్పటి పక్కకి తీశాను. చూస్తే ఏముంది? గొప్ప వెలుగు, చూడలేకపోయాను. కళ్ళు మూసుకుపోయాయి. మళ్ళీ చూడాలనుంది. చూడలేకపోతున్నాను. అతి బలవంతంమీద కనురెప్పల్ని విప్పి చూశాను. ఎదురుగ్గా పెద్ద రాక్షసి జుట్టు విరబోసుకుంది. మెళ్లో బంగారం కట్ల కాసుల పేర్లు ఉన్నాయి. నడుముకు వడ్డాణాలు వందున్నాయి. పకపకా నవ్వుతోంది. అటూ ఇటూ పరుగులు తీస్తోంది. నా వెచ్చని రక్తం చల్లబడిపోయి నట్లయింది. హృదయం రక్తప్రవాహాన్ని ఆపుజేసినట్లయింది. అకస్మాత్తుగా రాక్షసి మీదిమీదికి రాసాగింది. తెరచిన నోటోంచి ఎర్రని రక్తం కారుతోంది. పాలలాంటి పళ్ళు మెరుస్తున్నాయి. గోళ్ళు పెరిగిన చేతులు ముందుకుచాచి నా కంఠాన్ని నొక్కుతోంది. ఊపిరి ఆగిపోయింది. గోళ్ళు దిగిపోతున్నాయి. రక్తం పైకి వొచ్చేస్తోంది.

అంతే; కెవ్వుమని అరిచాను.

తెలివొచ్చేసరికి తెల్లవారినట్టుంది. ముందుగా సూర్యనారాయణ కనిపించాడు.

"ఏమండీ! ఎలావుంది" అనడిగాడు.

"అసలేం జరిగింది" అని ఎదురుప్రశ్న వేశాను.

"రాత్రికెవ్వున అరిచారు. అప్పటినుంచి స్పృహలేదు" అన్నాడు.

రాత్రి జరిగిందంతా గుర్తొస్తోంది.

"రాత్రి వర్షం కురిసింది కదా!" అనడిగాను.

సూర్యనారాయణ నవ్వి "వర్షమేమిటి సార్! ఉక్కపోస్తేను" అన్నాడు. మతిపోయింది. రాత్రి నేననుభవించిన మానసికస్థితినంతా యధాతధంగా చెప్పాను.

"మీ మీద కూడా ప్రయోగం చేశాడన్నమాట" అన్నాడు సూర్యనారాయణ.

మేడపైన ఉంటున్న అరవింద కిందికి దిగొచ్చింది.

"ఈ పూట ఇల్లు ఖాళీ చేస్తున్నానండీ!" అంది.

సూర్యనారాయణ తెల్లబోయి చూస్తున్నాడు.

"ఈపరిస్థితిలో మీరిక్కడ ఉండటం మంచిదికాదుగాని - అసలెందుకు ఖాళీ చేస్తున్నారు?" అనడిగాను.

అరవింద ముందు తటపటాయించింది.

"మొట్ట మొదట్నించీ ఈ ముసలాయన మీద నాకు మంచి అభిప్రాయం లేదు. మొన్న ఆయనతో పేచీ పడినప్పటి నుంచీ రాత్రిళ్ళు నాకసలు నిద్రపట్టడం లేదు. పీడకలలొస్తున్నాయి. అన్నం సహించడం లేదు. నాకేవీ పిచ్చినమ్మకాలు లేవుగాని ఎందుకో చాలా భయంగా ఉంది. సెట్స్‌మీద ఉత్సాహంగా పని చేయలేకపోతున్నాను. ఇల్లు మారితే తిరిగి మామూలు మనిషి నౌతానేమో చూడాలనుంది' అని చెప్పింది.

ఆవిడకేం చెప్పాలో సూర్యనారాయణకు తోచలేదు.

"పోనీ ఒకపని చేయండి. నాలుగురోజులు తెలిసున్న వాళ్ళింట్లో గడపండి. ఈలోగా ఈ మహాశయుడిని ఇల్లు ఖాళీ చేయిస్తాము" అని సలహాయిచ్చాను. నారాయణగుడాలో ఉంటున్న వాళ్ళ మేనత్త యింటికి తగు మాత్రపు సరంజామాతో అరవింద వెళ్ళిపోయింది.

ఒక్క నిమిషం ఒంటరిగా కళ్ళు మూసుకొని కర్తవ్య మేమిటా అని ఆలోచించాను. ఒక గొప్ప అనుమానం నన్ను క్కిరిబిక్కిరి చేస్తోంది. ముసలాయన మంత్రాంగాని కంతా మూలకారణం అదేననిపిస్తోంది. బాల కృష్ణమూర్తి చేత ఒంట్లో బావులేదంటూ ఆఫీసుకు శెలవు చీటీ పంపించి విద్యానగర్ బయలుదేరాను.

డి.వై.యస్.పీ.గా అధికారాన్ని చెలాయించి, ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్న నురహరిసింగు ముంగిట వాలి— "స్వామీ! ఇదీ సంగతి" అనిచెప్పాను. సింగు విచిత్రంగా చూశాడు నన్ను. జబ్బపట్టుకొని లేవదీశాడు.

"మూడు రోజుల్లో ముసలాయన్ను మూడు చెరువుల నీళ్ళు తాగించక పోతే నాపేరు నురహరిసింగే కాదు. చూస్కో నా తడాఖా" అని శపథంచేసి బవిరిగడ్డాన్ని సవరించుకున్నాడు.

"నాకూ నీకూ స్నేహం ఉంది. నీకూ సూర్యనారాయణకూ స్నేహం ఉంది. ఇటువంటి సమయాల్లో ఏం చేయలేకపోతే మన స్నేహాలెందుకయ్యా" అంటూ ఉత్సాహంకొద్దీ నా భుజం మీద నాలుగు కేజీల చరుపు చరిచాడు.

నాప్లానంతా అరటిపండు ఒలిచి నట్లు అందించాను. ముఖ్యంగా రెండు పనులు. నెంబర్ వన్—పద్మంలో ముసలాయన హృదయ పద్మం కనిపించాలి.

న్యూనల్లకుంటలో— ఒక పూరిపాకలో కూచున్నాం—సింగూ, నేనూను మా ఎదురుగా కళ్ళుమూసుకుని ఉన్న మరో మంత్రాలసామి నోరు విప్పి ఏంచెబుతాడోనని ఎదురు చూస్తున్నాం.

అతను చిరునవ్వు నవ్వాడు.

"మీ అనుమానం నిజమే రాజుగారూ! సత్యనారాయణగారింట్లో ధనలక్ష్మి ఉందని ముసలాయనకు తెలిసింది, మంత్రాలు తంత్రాలు ఆయనకు బాగా తెలిసే ఉండాలి. పాతుసంగతి పద్మం వేసి చూశాడు, ఇంట్లో వాళ్ళందరినీ బయటకు తోలేసి పాతు తవ్వుకోవాలని ఆయన ప్రయత్నం"

"నిజంగా పాతు ఉందంటారా?" అనడిగాను ఉండబట్టలేక! మళ్ళీ నవ్వాడు.

"పాతు సంగతి చెప్పడం అంత తేలిక కాదు. దానికి చాలా ప్రయత్నముంది ముందీ ముసలాయన సంగతి తేల్చుకోండి"

నిజమే! ఎవరింట్లోనో ఏడు వారాల నగలున్నాయి. వాళ్ళింట్లో జేరి, అఘాయిత్యం జేసి, ఏదోవిధంగా కాజేయా లనుకోడం కంట్లో కారం జల్లడం కన్నా ఘోరమైన నేరం. ముసలాయన అన్నీ తెలిసినవాడే కావొచ్చుగాక! అరవై ఏళ్ళ వయసులో అన్నీ అయిపోయాక, ధనలక్ష్మికోసం తాపత్రయపడేవారికి తగిన శాస్తి చేయాలిసిందే.

నా ప్లానులో రెండోపని-తాతగారి పెద్దబ్బాయికి పోలీసు డిపార్టుమెంటులో పని. నురహరిసింగూ, నేనూ వాళ్లాఫీసుకు వెళ్ళాం. సింగుకు తెలిసున్న ఒక ఆఫీసరుతో ఆయన చాలాసేపు మాట్లాడేడు.

"నడవ్వయ్యా రాజూ! మనం యిక మీ అద్దె కొంపకి జేరుకోవాలి, ఈసారి తాతగారి మీద నేను ప్రయోగం చేస్తాను. పద!" అన్నాడు,

సూర్యనారాయణ యింట్లోనే ఉన్నాడు. ఇందిర లేచి తిరుగుతోంది.

"బావగారూ! అక్కగారినీ, పిల్లలనీ ఎక్కడికేనా పంపించడం మంచిదనుకుంటున్నాను. ముసలాడి కన్ను మంచిదికాదని తెలిసిపోయాక, పసిపిల్లల్నింట్లో ఉంచడం భావ్యంకాదు" అన్నాను.

సూర్యనారాయణ నా ఉద్దేశం గ్రహించాడు. గుట్టుచప్పుడుగా పిల్లలినీ, భార్యనూ చిక్కడపల్లిలో చుట్టాలింట్లో దిగబెడిచి వొచ్చాడు.

నురహరిసింగు తాతగారి తలుపు తట్టాడు. ఎవరూ తీయలేదు. కిటికీ కన్నంలోంచి లోపలికి చూశాడు. గదినిండా పొగలు. తలుపులు గబగబా బాదేడు సింగు. అయినా తాతగారు కళ్ళు మూసుకొని కూచునే ఉన్నారు.

సింగుకు కోపం వచ్చింది.

"సూర్యనారాయణగారూ! పొగలమధ్య కూచున్నవాడి పొగరణగాలంటే ఇదికాదు పద్ధతి. వీడి మీద ప్రయోగం చేయించాలిసిందే. బాణామతి చేయించామంటే వాడి పెద్దలదగ్గిరికి వెడతాడు గాడిద కొడుకు" అంటూ అరవడం ప్రారంభించాడు.

తలుపవతల ముసలాయన అన్నీ వింటూనే ఉన్నాడుగాని, ఇవతలకు మాత్రం రాలేదు. చేసేదిలేక సింగు మౌనం వహించాడు.

పాతు తవ్వుకోవాలన్నదే తాతగారి ప్లానన్న నా ఊహ నిజమని తేలిపోయాక మరొకక్షణంకూడా వాళ్ళ నా యింట్లో ఉంచ కూడదన్న పట్టుదల బలమైపోయింది.

తాతగారి పెద్దబ్బాయి ఆఫీసునుంచి ఆదరా బాదరా పరుగెత్తుకొచ్చాడు. లోపల తండ్రీ కొడుకులు చాలాసేపు గుసగుసలు పడ్డారు. పెదకొడుకు కంఠం ఖంగుమంటోంది.

"నా ఉద్యోగానికి ఎసరు పెట్టావు నాన్నా! నీ ధనలక్ష్మివిటో గాని-ఉన్న ఆధారం

ఊడేట్టుంది తక్షణం యిల్లు ఖాళీ చేయక పోతే, డి ఐ జి నన్ను తన్ని తగలేసేట్టున్నాడు. అన్నీ సర్దండి. ఎక్కడికో చోటికి పోదాం" అని అరుస్తున్నాడతను.

రెండు గంటల తరవాత అతగాడు తమ కుటుంబాన్ని సామానులతో సహా తరలించుకొని వేరే అద్దె యింటికి వెళ్ళిపోయారు.

ఆ మరునాడే అరవింద వాచేసింది. ఇందిర, పిల్లలు వాచ్చారు మళ్ళీ ఆ యింట్లో మామూలుగా జీవితం ప్రారంభమైంది.

ఇది జరిగిన నాలుగు నెలల వరకూ ఈ దృశ్యాలే జ్ఞాపకం వాచ్చేవి. అప్పుడప్పుడు— "అక్కయ్యగారూ! మీ యింట్లో లంకె బిందెలున్నాయి. ఒకరాత్రి తవ్వి పారేద్దాం" అని ఇందిరను ఎకసక్కెం ఆడేవాడిని. ఆవిడ ఒక్క చిరునవ్వుతో నా వేళాకోళాన్ని నెట్టేసి "దురాశ అనారోగ్యానికి హేతువు. సంతృప్తి లేకపోతే బతుకలేం తమ్ముడూ! రెండు చేతులా ఖర్చు పెట్టుకోడానికి ప్రపంచానికి లోటేం లేదుకదా!" అనేది.

ఒకరోజు సూర్యనారాయణ టెలిఫోన్ చేశాడు అర్జంటు పనుంది రమ్మని ఆదరాబాదరా వాళ్ళ స్కూలుకి పరుగెత్తాను.

"ఒక చోటికి వెళదాం వస్తావా?" అనడిగాడతను.

ఎక్కడికని నేనడగలేదు.

ఇద్దరం సికింద్రాబాదు వెళ్లాం. గుహ వంటి ఒక సందులో బోనులాంటి ఒక యింటి ముంగిట్లో జనం గుమిగూడి ఉన్నారు

తాతగారు చాపమీద శాశ్వత విశ్రాంతి తీసుకుంటున్నారు. కొడుకు లిద్దరూ మమ్మల్ని చూసి భోరుమన్నారు.

సూర్యనారాయణ ఎంత మెత్తనివాడో అప్పుడు నాకర్థమైంది తనకు అపకారం చేయడానికి తలపెట్టిన తాతాగారి మీదఅతనికేమీ కోపం లేదు—జాలితప్ప. సుఖంగా బ్రతుకుతున్న తనమీద ఏవేవో ప్రయోగాలు చేసి ప్రశాంతంగా నడుస్తున్న జీవితంలో కల్లోలం సృష్టించిన తాతగారిమీద అతనికి ద్వేషం లేదు — సానుభూతితప్ప.

అప్పుడు నాకనిపించింది—

తాతగారు అద్దె ఇంట్లో ఉంటూ అధికారం చలాయించడానికి ప్రయత్నించారు. అద్దెకొంపనే సొంతంగా భావించి ఎక్కడో అడుగునపడివున్న ధనలక్ష్మిని సొంతంచేసుకోవాలని తాపత్రయపడ్డారు. ఆ దురాశతో ఆయన అందరినీ విచిత్రంగా బాధపెట్టారు పాపం! ఆయన దేహాన్ని అద్దె కొంప అనుకోలేక పోయారు, [illegible]రవై యేళ్ళు పై బడినా, డబ్బుమీదవ్యామోహం వొదులుకోలేక, రాక్షస స్వభావాన్ని ప్రదర్శించాడు. ఇవాళ తాతగారి ఆత్మ ఈ అద్దెఇల్లు లాంటి శరీరాన్ని వొదులుకొని, ఈ దురాశతో మరో అద్దెయింటిని వెదుక్కుంటూ వెళ్ళి పోయింది.

సూర్యనారాయణ నా భుజంమీద చేయి వేశాడు.

అతనికళ్ళల్లో నీళ్ళుతిరుగుతున్నాయి. *

దీపావళి శుభాకాంక్షలతో

ఇండియా బ్లాక్ మేకర్స్

3-5-43/2, రాంకోఠి

హైదరాబాద్

ఫోన్ : 52522